

రోగులందరికీ వైద్యం అందించడం కోసమే..

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రజాశక్తి దినపత్రికలో ఇద్దరు రోగులు ఒకే బెడ్ శీర్షికన ఈ నెల 25న ప్రచురితమైన వార్తకు జిజిహెచ్ అధికారులు స్పందించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రభుత్వం 1,155 బెడ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిని 1,800 పడకలతో నడుపుతున్నామని తెలిపారు.. ఇటీవల కాలంలో డయేరియా బాధితులు, సీజనల్ వ్యాధులతో బాధపడే రోగుల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. వైద్యానికి నిరాకరించకుండా కష్టమైనా ఒకే బెడ్‌పై ఇద్దరిని ఉంచి వైద్యం అందించాల్సి వస్తుందని తెలిపారు. ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణంలో ఉందని, అది అందుబాటులోకి రాగానే బెడ్ల కొరత చాలా వరకూ తీరుతుందని ప్రకటనలో తెలిపారు.

మళ్లీ పెరుగుతున్న గోదారి

- భద్రాచలంలో రెండో ప్రమాద హెచ్చరిక
- ధవళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక
- 12.27 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరికి మరోసారి వరద పోటెత్తుతోంది. నాలుగు రోజులుగా వరద ఉధృతి కొనసాగిన వరద బుధవారం నెమ్మదించింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో గురువారం మళ్లీ ఉగ్ర రూపం దాల్చింది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం 7 గంటలకు 48.60 అడుగుల నీటిమట్టం నమోదైంది. 24 గంటల క్రితం ఇక్కడ 45.50 అడుగులకు నీటిమట్టం తగ్గింది. తాజాగా 48 అడుగులు దాటడంతో రెండో ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. గురువారం ఉదయం నుంచి క్రమంగా వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద ప్రవాహం చేరడంతో కాటన్ బ్యారేజీ వద్ద పెద్ద ఎత్తున వరద నీరు చేరుతోంది. జలవనరుల శాఖ అధికారులు గంట గంటకూ రీడింగు తీస్తూ మిగులు జలాలను సముద్రంలోనికి విడుదల చేస్తున్నారు. గురువారం రాత్రికి కాటన్ బ్యారేజీ వద్ద 13.40 అడుగుల నీటిమట్టం నమోదైంది. కాటన్ బ్యారేజీలోని 175 గేట్ల ద్వారా 12,27,273 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.75 మీటర్ల నీటిమట్టం ఉంది. 24 గంటల క్రితం రెండో ప్రమాద హెచ్చరిక అమలులో ఉన్న విషయం విదితమే. ఇక్కడ ఉధృతి తగ్గడంతో రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. గురువారం అర్ధరాత్రి నుంచి గంట గంటకూ వరద ఉధృతి పెరిగే అవకాశం ఉంది.

వరద నేపథ్యంలో తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తం అయ్యారు. బలహీన ఏటిగట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లాలో సీతానగరం, నిడదవోలు, రాజమండ్రి, రూరల్ అర్బన్ సీతానగరం, కొవ్వూరు మండలాల్లో వరద ప్రభావం కొనసాగుతోంది. కోనసీమ జిల్లాలో రామచంద్రపురం మండలం కూళ్ల, సుందరపల్లి, ముమ్మిడివరం మండలం చింతవాని రేవు వద్ద ఏటిగట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరం కాజ్‌వే మీదుగా గోదావరి వరద నీరు ప్రవహిస్తోంది. వీరవల్లిపాలెం, అయినవిల్లిలంక, అద్దంకివారి లంక తదితర లంక గ్రామాలకు ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. పి.గన్నవరం మండలం చాకలిపాలెం వద్ద కోనసీమ-పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే కనకాయిలంక కాజ్‌వే వరద నీటిలో మునిగిపోయింది. నాగుల్లంక, తొండవరం, వాకలగరువు గట్లకూ ప్రమాదం పొంచి ఉంది. దీంతో పరీవాహక ప్రాంత ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

తుని, తొండంగిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - కోటనందూరు


తొండంగిలో హైస్కూల్‌ను సందర్శిస్తున్న కలెక్టర్

కలెక్టర్ షాన్‌మోహన్ గురు వారం తుని, తొండంగి మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తొండంగి మండలంలో ఎవి నగరం పిహెచ్‌సిని సందర్శించిన ఆయన రోగులకు అందు తున్న సేవలను నేరుగా రోగులనే అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ముసలిపేట గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని, వర్మీ కంపోస్ట్‌ను యార్డులను పరిశీలించారు. శృంగవృక్షం, తొండంగి గ్రామాలలో జడ్‌పి హైస్కూల్, పాఠశాలను స్కూల్స్‌ను సందర్శించారు. మరుగుదొడ్లు, భోజన శాలను పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో డిపిఒ కె.భారతిసౌజన్య, ఐసిడిఎస్ పిఒ ప్రవీణ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే తుని ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ అపారిశుధ్యంతో ఉండటంతో కమిషనర్, శానిటేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రామకృష్ణ ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

డిఎంహెచ్ఒ కార్యాలయంలో ఫైలేరియా విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ కాంద్రేగుల రామకృష్ణ ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. రామకృష్ణ ఆత్మహత్యపై ఆయన తనయుడు ఇచ్చిన ఫిర్యాదుతోపాటు, ఎన్‌జిఒ సంఘ నాయకులు, డిఎంహెచ్ఒ కార్యాలయ ఉద్యోగులు ఇచ్చి న ఫిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఆత్మ హత్యకు కారకులైన అధికారి, విచారణ అధికారిలపై విచారణ చేయాలని కోరారు. అవినీతిని అడ్డుకోవ డానికి ప్రయ త్నించిన రామకృష్ణపై అక్రమ కేసులు బనాయించి, సొమ్మును కాజేసిన ఘటనగానే ఈ ఆత్మహత్య ఉంద న్నారు. నిధులు ఖర్చు చేయకపోవ డం, మిగులు నిధు లు వెనకకు ఇవ్వకపోవడం, అధికారులకు జమ చేయ కపోవడం వంటి అంశాలు అనుమానాలకు తావిస్తు న్నాయన్నారు. గత ఐదేళ్లలో నిధుల ఖర్చులపై సమగ్ర విచారణ జరిపించాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

జిఒ117 రద్దు కోసం ధర్నా


డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - కాకినాడ

3, 4, 5 తరగతుల విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ తీసుకొచ్చిన జిఒ నెంబర్ 117 రద్దు చేయాలని, పాఠశాల విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం యుటిఎఫ్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక డిఇఒ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆర్‌జెడి నాగమణి, డిఇఒ కార్యాలయంలో ఎడి శ్రీరామ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. అన్నారాం, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి.నగేష్, టి.రవిచక్రవర్తి మాట్లాడుతూ జిఒ నెంబర్ 117 రద్దుచేసి, జిఒ ఎంఎస్ నెంబర్ 53 ప్రకారం టీచర్లను కేటాయించాలన్నారు. ప్రీ ప్రైమరీతోపాటు ఒకటి నుంచి ఐదు తరగతులను ఒకే పాఠశాలగా నడపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలన్నారు. హైస్కూల్స్‌లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలని, ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుంచి మినహాయించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యలను పరిష్కరించి, పోస్టుల అప్ గ్రెడేషన్, ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించాలన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో పిజిటి పోస్ట్‌లకు రెగ్యులర్ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు టి.సీతారామయ్య, సిహెచ్. సూరిబాబు, టి.సత్తిబాబు, బి.నాగమణి, వి.సోని, వజ్రపు మహేష్, ఎన్ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్


సమావేశంలో మాట్లాడుతున్న దూసర్లపూడి

రూరల్ మండలంలోని రమణయ్య పేట పంచాయతీకి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు డిమాండ్ చేశారు. గురువారం రమణయ్య పేటలోని కమ్యూనిటీ హాలులో మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో పౌర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017 కాకినాడ నగరపాలక సంస్థలో రూరల్ లోని 8 గ్రామాలను విలీనం చేసి కార్పొరేషన్‌తోపాటు, వీటికి ఎన్నికలు నిర్వమించాల్సివుందన్నారు. అయితే విలీనం గ్రామాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా పాలన లేకుండా పోయిందన్నారు. గత 13 ఏళ్లుగా అధికారుల పెత్తనంలోనే పాలన సాగుతుందని అన్నారు. దీంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించి ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయుడు అనిల్, కేవీపీ బాలాజీ, పోతుల శ్రీనివాస్, కోడి సీతారామయ్య, పాలిక శ్రీనివాస్, పి. వేణుబాబు, చింతపల్లి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంత రక్షణ చర్యలపై గ్రామ సభలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి


సముద్రతీర ప్రాంత సమస్యలను కేంద్ర బృందానికి వివరిస్తున్న స్థానికులు

తీరప్రాంత రక్షణకు చర్యల కోసం ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు గురువారం ఉప్పాడ, అమీనాబాద్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభల్లో నేషనల్ సెంటర్ ఆఫ్ కోస్టల్ రీసెర్చ్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి సత్యకిరణ్ రాజ్, సుధీర్, ప్రీతి శేఖర్ పాల్గొన్నారు. తొలిత మత్స్యకార పెద్దల సలహాలు, సూచనలను తెలుసు కున్నారు. కాకినాడ పోర్ట్‌లో పెరల్స్ నిర్మాణం చేపట్టడం వల్ల ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న పలు గ్రామాలు కోతకు గురవుతున్నాయని ఇప్పటికే గృహాలతోపాటు గుడులు,. బడులు, జిరాయితీ భూములను నష్టపోయామని పెద్దలు వివరించారు. సముద్ర తీరాన్ని కోత నుంచి రక్షిం చాలంటే పెరల్స్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని, తీర ప్రాంతం కోతకి గురికాకుండా ప్రతి 50 మీటర్లకు కోడను నిర్మించాలని సూచించారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎం అయిన తరువాత ఉప్పాడ తీర ప్రాంతాన్ని రక్షిం చేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. తీరప్రాంతం గ్రామాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ సర్పంచులు ఉమ్మడి మేరీజాన్,. టిడిపి ఉప్పాడ గ్రామ అధ్యక్షులు చోడి పిల్లి ప్రసాద్, జనసేన నాయకులు మెరుగు జగదీష్, సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు మెరుగు ఎల్లాజీ, పాల్గొన్నారు.

ఎన్‌ఒసిలపై సిట్టింగ్ జడ్జితో విచారించాలి : ఎస్‌ఎఫ్‌ఐ


ప్రజాశక్తి - కాకినాడ


జెఎన్‌టియుకె వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు

జెఎన్‌టియుకె పరిధిలో అటానమస్ హోదా కల్పిస్తూ ఇచ్చిన ఎన్‌ఒసిలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేసింది. గురువారం జెఎన్‌టియుకె ప్రధాన ద్వారం వద్ద ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన జెఎన్‌టియుకె యొక్క ప్రతిష్టను దిగజార్చేలా యూనివర్శిటీ అధికారులు వ్యవహరి స్తున్నారని దుయ్యబట్టారు. యూనివర్సిటీ పరిధిలో ఉన్న పలు కళాశాలలకు అటానమిస్ హోదా ఇచ్చేందుకు అవసరమైన ఎన్‌ఒసిలను గత ఐదేళ్లలో అత్యధిక కళాశాలలకు ఇచ్చారని అన్నారు. ఎన్‌ఒసి ఇచ్చే సమయంలో ఆయా కళాశాల్లో యుజిసి, ఎఐటిఇసి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేవా? అని క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండానే యూనివర్శిటీ అధికారులు రాజకీయ ఒత్తిడులు, ఆర్థిక ప్రలోభాలకు లోబడి ఎన్‌ఓసి ఇచ్చినట్లుగా భావించే కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. దీనిపైన సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి ఎవరైతే నిబంధన పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చెల్లించే ఫీజులను యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించాల్సివుందని, అయితే గత ప్రభుత్వానికి అప్పు రూపంలో ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే ఆ అప్పులను తీసుకుని యూనివర్శిటీ అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. తక్షణమే యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అబ్కారీ శాఖ ప్రాంతీయ ప్రయోగశాలను తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి మణికంఠ, జిల్లా, నగర నాయకులు సంజాయ్, రాజేష్, జయరామ్, సిద్ధు, వెంకటేశ్, ఆదర్శ కార్తిక్, విపిన్ కుమార్, హేమ, కీర్తి పాల్గొన్నారు.

లంక గ్రామాలు జలమయం

ప్రజాశక్తి - తాళ్లరేవు


గోవలంక వద్ద గ్రోయిన్స్ పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

ఎగువ నుంచి వరద నీరు పోటెత్తడంతో లంక గ్రామాలు జలమయం అయ్యాయి. ఇప్పటికే పిల్లంక పంచాయతీలోని కొత్తలంక గ్రామాన్ని వరద చుట్టు ముట్టింది. ఇంజరం పంచా యతీ పరిధిలోని అరటికాయలంక గ్రామం చుట్టూ వరద నీరు చేరింది. దీనికి తోడు అరటికాయలంక వద్ద స్లూయిజ్ గేట్లు మూసి వేయడంతో పైన మునిగిన పంట పొలాల నుంచి కిందకు వస్తున్న వర్షపు నీరు అరటికాయలంక గ్రామానికి చేరింది. వృద్ధ గౌతమి గోదావరిలో గోవలంక, పిల్లంక ప్రాంతాల్లో ఉన్న గ్రోయిన్స్ పైనుంచి వరద నీరు ప్రవహిస్తుంది. పలుచోట్ల ఏటిగట్లు బలహీనంగా ఉండడంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పలుచోట్ల స్వచ్ఛతా వారోత్సవాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు, కాజులూరు, సామర్లకోట

తాళ్లరేవు మండలంలోని తాళ్ళరేవు, పటవల, కోరంగి గ్రామాల్లో స్వచ్ఛతా వారోత్సవాలను నిర్వహించారు. తాళ్ళరేవులో సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినిదేవి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ దేవాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుప్పలను, మట్టిని తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నున్న శంకర నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎం.భైరవమూర్తి, రెడ్డి బాబు, నందికొల్ల శ్రీమన్నారాయణ, విత్తనాల రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా వారోత్సవాలు జరిగాయి. ఎంపిడిఒ సి.నాగేశ్వర వర్మ, పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండలంలోని గొంచాల, హుస్సేన్‌పురం తదితర గ్రామాల్లో స్వచ్ఛతా వారోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇవిపిఆర్‌ఒ కర్రి హరికృష్ణ సత్యరెడ్డి, టిడిపి నాయకులు చల్లా బుజ్జి పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి, తాళ్లరేవు, కరప

యు.కొత్తపల్లి మండలంలోని అమీనాబాద్ ఎంపి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామ సర్పంచ్ నక్క మణికంఠ, కూటమి నాయకులు చేతుల మీదుగా స్టూడెంట్స్ కిట్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తాళ్లరేవు బొడ్డు చినవెంకటాయపాలెం హైస్కూల్, లక్ష్మీపతిపురం ప్రైమరీ పాఠశాల, మాధవరాయునిపాలెం పాఠశాలల్లో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొపనాతి లలిత, హెచ్‌ఎం. సాయిప్రసాద్, సర్పంచ్ రెడ్డి బాబు, హెచ్‌ఎం. రమణకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కరపలోని బిసి వసతి గృహం విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దేవు వెంకటేశ్వరరావు, బండారు మురళి, భోగిరెడ్డి కొండబాబు, భోగి రెడ్డి గంగాధర్, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, పేపకాయల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

396 ఫైలేరియా కేసులు

ప్రజాశక్తి - పెద్దాపురం


ఫైలేరియా రోగులకు వైద్య సేవలందిస్తున్న వైద్యులు

పట్టణ పరిధిలో 396 మంది ఫైలేరియా రోగులు ఉన్నారని బోధ నివారణ కేంద్రం హెల్త్ అసిస్టెంట్ వీరబాబు తెలిపారు. ప్రతీ గురువారం స్థానిక బోధ నివారణ కేంద్రంలో ఫైలేరియా బాధితులకు వైద్య సేవలు అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల కాలంలో కొత్త కేసులు నమోదు కాలేదన్నారు. 396 మంది పాత ఫైలేరియా బాధితులే వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ఈ నెలలో స్థానిక సత్తమ్మ కాలనీ, గణేష్ కాలనీలలో 348 మందికి బోధవ్యాధికి సంబంధించి రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ పరీక్షల్లో ఒక్కరికి కూడా బోధవ్యాధి సోకినట్లు నిర్ధారణ కాలేదన్నారు. బోధ వ్యాధిగ్రస్తులు బోధ వ్యాధి నివారణ కేంద్రం సలహా మేరకు వైద్య సేవలు పొందితే పూర్తిస్థాయిలో బోధవ్యాధి నివారణ అవుతుందన్నారు. ఈ వైద్య సేవలను బోధ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాల్యవివాహాల అనర్థాలపై నాటక ప్రదర్శన

ప్రజాశక్తి - కోటనందూరు



నాటక ప్రదర్శనలో విద్యార్థినులు

బాల్యవివాహాల నివారణపై విద్యార్థినులచే నాటక ప్రదర్శనను నిర్వహించారు. గురువారం మండలంలోని అల్లిపూడి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్యవివాహాల నివారణపై నాటక ప్రదర్శన నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల కలిగే ఇబ్బందులు, ఏ వయసులో వివాహాలు చేయాలి, వివాహం చేసుకోవడానికి మానసికంగా ఏ రకంగా సిద్ధపడాలి అనే అనే అంశాలపై నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ జి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని ఎంఇఒ వై.శివరామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఉండూరు, వల్లూరు, కాపవరం ప్రాథమిక పాఠశాలలను, అచ్చంపేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న విద్యా ప్రవేశ కార్యక్రమాలను, సంసిద్ధత కార్యక్రమాలు, శిక్ష సప్తాహ కార్యక్రమాల అమలను హెచ్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల కాస్తంత ఎక్కువ శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మడ అడవుల రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ


మొక్కకు నీరు పోస్తున్న డిఎఫ్ఒ భరణి, ఇతర అధికారులు

మడ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అటవీ శాఖ అధికారిని ఎస్.భరణి అన్నారు. గురువారం అంత ర్జాతీయ మడ అడవి ఆవరణ వ్యవస్థ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చార్టిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో కాకినాడ అర్బన్, రూరల్, తాళ్ళరేవు మండలాలకు చెందిన విద్యార్థులకు మడ అడవుల సంరక్షణపై చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు 43 పాఠశాలలు, కళాశాల నుంచి 289 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు శుక్రవారం కోరింగ అభయారణ్యంలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను అందచేస్తారు. ఈ సందర్భంగా డిఎఫ్ఒ భరణి మాట్లాడుతూ సంస్కృతికి నిలయమైన మడ అడవుల సంరక్షణ అందరి చేతుల్లో ఉందన్నారు. జీవవైవిద్యానికి నిలయమైన మడ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలవబడే డాక్టర్ రాజేంద్ర సింగ్ శుక్రవారం జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.ఎస్ సుబ్రహ్మణ్యం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.విజయ్‌కుమారి, ఎపి నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలకు అవగాహన సదస్సులు

ప్రజాశక్తి - కరప, కాజులూరు, తాళ్లరేవు

కరపలోని నక్కా సూర్యనారాయణమూర్తి జడ్‌పి ఉన్నత పాఠశాలలో బాలికులకు అవగాహన సదస్సు జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సెట్‌రాజ్ సిఇఒ ఎవిఎస్ఎన్.మూర్తి పాల్గొని మహిళల అక్రమ రవాణా, పర్యవసనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ట్రైనర్ రమ్యసుధ బాలికల గుడ్ టచ్, బాడ్ టచ్ పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం ఎం.శ్రీనివాస రావు, స్టాఫ్ సెక్రటరీ శ్రీరామచంద్రమూర్తి, పెద్దింట్లమ్మ, అనంతలక్ష్మి పాల్గొన్నారు. అలాగే కాజులూరు మండలంలోని మంజేరు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల హక్కులపై ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ కనకరత్నం మాట్లాడారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరిపించినా, అందుకు ప్రోత్సహించినా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే కఠిన శిక్షలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుగోపాల్, అంగన్‌వాడీ కార్యకర్తలు వి.భాగ్యలక్ష్మి, కె.మరియమ్మ, ఎం.సత్యవతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవు మండలంలోని లక్ష్మీపతిపురం, గాడిమొగ, నీలపల్లి జడ్‌పి పాఠశాలలో మహిళలు, బాలికల చట్టాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలు, గృహహింస, బాల్య వివాహ నిరోధక చట్టం, ఫోక్స్ చట్టాలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నళిని, మాణిక్యాంబ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఆర్.విజయలక్ష్మి, సునీత, రాధాకృష్ణ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కౌలు రైతులకు సకాలంలో రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

కౌలు రైతులకు సకాలంలో రుణాలు అందించి రైతులకు సహకరించాలని బ్యాంకు మేనేజర్లకు వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు. గురువారం మండలం పరిధిలోని బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ మురారి, కాత్రావులపల్లి బ్రాంచ్‌లను ఆయన సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కౌలు రైతులకు రుణాలు అందించి సహకరించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

హత్యకేసులో వ్యక్తికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - జగ్గంపేట

హత్య కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి జీవితఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జి.చంద్రమౌళేశ్వరి గురువారం తీర్పునిచ్చారని ఇన్‌ఛార్జి ఎస్ఐ బలరామ్ తెలిపారు. 2013లో స్థానిక శెట్టి బలిజపేటకు చెందిన వాశంశెట్టి సింహాచలం అదే కాలనీకి చెందిన బత్తిన భవానీని కల్లు గీసే కత్తితో నరికి హత్య చేశాడు. తన భార్యకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం సాగించేందుకు సహకరించిందనే అనుమానంతో సింహాచలం ఈ దారుణానికి దిగాడు. దీనిపై అప్పటి గండేపల్లి ఇన్‌ఛార్జి ఎస్ఐ కేసు నమోదు చేశారు. సిఐ భరత్ మాతాజీ దర్యాప్తు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చారని తెలిపారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఆత్రేయపురం రేవు సెంటర్‌లో పోలీసులు గురువారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో రావులపాలెం గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి రూ.2వేల విలువైన యానానికి చెందిన మద్యం బాటిళ్లను బియ్యపు సంచిలో పెట్టి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

సరిహద్దు విషయంలో వివాదం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఇంటి సరిహద్దు విషయంలో చోటు చేసుకున్న వివాదం ఇద్దరు సోదరుల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఘర్షణలో గాయపడిన వారు ప్రస్తుతం కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మండలంలోని ర్యాలి గ్రామం మెర్ల వీధికి చెందిన పువ్వల రామకృష్ణ, సత్యనారాయణ అన్నదమ్ములు. గురువారం ఇంటి సరిహద్దు విషయంలో వీరు గొడవ పడ్డారు. ఈ నేపథ్యంలో సత్యనారాయణ, రామకృష్ణ కుటుంబాలకు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో గాయపడిన సత్యనారాయణ, రామకృష్ణలతో పాటూ కుటుంబ సభ్యులు కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జాలరి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేరు రిజర్వాయర్‌లో బుధవారం గల్లంతయిన జాలరి మృతదేహం లభ్యమైనట్లు ఎఎస్ఐ సన్యాసిరావు తెలిపారు. చేపలు వేటకు వెళ్లి తిరిగి వస్తూ మునిగిపోయిన ముంగర కాళహస్తి (53) మృతదేహం గురువారం సాయంత్రం లభించిందని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

అనుమతి లేని ఫ్లెక్సీల తొలగించండి

ప్రజాశక్తి - కాకినాడ

అనుమతి లేని ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక వెంకట్ నగర్‌లో అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ నగరపాలక సంస్థ అనుమతి లేని ఫ్లెక్సీలు అన్నింటినీ తక్షణమే తొలగించాలన్నారు. సెప్టెంబర్ నాటికల్లా కాకినాడను ఫ్లెక్సీ ఫ్రీ సిటీ గా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగర సుందరీకరణను దృష్టిలో ఉంచుకుని ఆయా వ్యాపార సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించి అనుమతి లేని ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. అలా తొలగించని పక్షంలో నగరపాలక సంస్థ తరఫున తొలగించి వాటిని ఏర్పాటు చేసిన సంస్థలపై తగిన చర్య తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

యానాం వార్తలు

పుదుచ్చేరి డిజిపిగా షాలిని సింగ్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి నూతన డిజిపిగా షాలినిసింగ్‌ను నియమిస్తూ కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు డిజిపిగా పనిచేసిన శ్రీనివాస్ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఢిల్లీ పోలీస్‌గా పనిచేసిన ఆమెను పుదుచ్చేరి నూతన డిజిపిగా కేంద్రం నియమించింది.

పంట పొలాల్లోకి వరద నీరు

ప్రజాశక్తి - యానాం

స్థానిక దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్ 3 వద్ద నున్న ఎస్‌సి సొసైటీ భూముల్లో సాగైయిన పంట పొలాల్లోకి వరద నీరు చేరింది.

మల్లాడిని కలిసిన ఎంటిఎస్ ఉద్యోగులు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును ఎంటిఎస్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సంద్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గపరిధిలో వివిధ శాఖల్లో ఫుల్ టైం క్యాజువల్ లేబరర్స్‌గా విధులు నిర్వహిస్తున్న తమకు రెగ్యులర్ ప్రాతిపదికపై 29 మందికి మల్టీ టాస్కింగ్ స్టాఫ్(సెక్యూరిటీ)గా ఈ నెల 12న పుదుచ్చేరి ప్రభుత్వం నియమించిందన్నారు. తమకు రెగ్యులర్ ప్రాతిపదికపై నియమించం వెను మల్లాడి కృషి ఫలితమేనని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావును ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

స్టాప్ డయేరియా క్యాంపైన్

ప్రజాశక్తి - యానాం

మున్సిపాలిటీ, ఉమెన్ అండ్ చైల్డ్ విభాగం ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపైనింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు డయేరియా వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర నాయక్, వెల్ఫేర్ ఆఫీసర్ రొయ్య శ్రీనివాస్, పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

వర్షాకాలంలో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తి గతం గా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి లక్ష్మి హాస్టల్ వార్డెన్ వెంకట రమణను ఆదేశించారు. గురువారం కాట్రేనికోన సచివాలయం ప్రక్కన ఉన్న బి సి బాలుర వసతి గృహం ను డి డి జ్యోతి లక్ష్మి సందర్శించారు. హాస్టల్ పరిసరాలను క్షుణ్ణం గా పరిశీలించారు. విద్యార్థులు తో మాట్లాడారు.

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-రాజోలు

పేద కుటుంబానికి నిత్యావసర సరుకులను దళిత చైతన్య వేదిక కార్యవర్గ సభ్యులు గురువారం అందజేశారు. వేగివారిపాలెం గ్రామంలో గురువారం దళిత చైతన్య వేదిక కార్యవర్గ సభ్యులు పే బ్యాక్ టు ద సొసైటీ ప్రోగ్రాంలో భాగంగా నిరుపేద కుటుంబానికి కిరాణా సరుకులతో పాటుగా 25 కేజీల బియ్యం బస్తాను రాజోలు వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు చేతుల మీదుగా అందించారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ రమణారావుకు నివాళి

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి ఆధ్వర్యంలో గురువారం పశ్చిమగోదావరి నర్సాపురం ఎంపిడిఒ మండవ వెంకట రమణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ, ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మరిడమ్మ జాతరకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ జాతర ఎంతగానో ఆకట్టుకుంది. గురువారం జాతరకు పెద్ద సంఖ్యలో యాత్రికులు వచ్చారు. మరిడమ్మను దర్శించుకునేందుకు క్యూలైన్లో ఉన్నవారికి రెండు గంటల సమయం పట్టింది. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు పర్యవేక్షించారు. ఎస్ఐ వి.సురేష్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. స్థానిక కాకర్లవారి వీధిలో నిర్వహించిన మరిడమ్మ సంబరం యాత్రికులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సంబరంలో మహిళల గరగల నృత్యాలు, పెద్ద పులాటలు, కోబ్రా డ్యాన్సులు, బ్యాండ్ మేళాలు, బండ్ల వేశాలు అందరినీ అలరించాయి. కమిటీ సభ్యులు పొలమరశెట్టి సత్తిబాబు, రాజమంద్రపు కృష్ణ, కానుబోయిన బోసు, పొన్నూరు కృష్ణ, కానుబోయిన ప్రకాష్ సంబరాలను పర్యవేక్షించారు.

పోషక పదార్థాలు తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గర్భిణులకు పోషక పదార్ధాలు తప్పనిసరని, తమ రోటరీ క్లబ్ వారికి పౌష్టికాహారం అందించడం అభినందనీయమని రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ఎపిఐఐసి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన గర్భిణులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోకపోవడంతో తక్కువ బరువుతో శిశువులు జన్మిస్తున్నారని అన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. గర్భిణులు సీరియల్స్ చూడకుండా హాస్య సన్నివేశాలను చూస్తూ మంచి పుస్తకాలను చదవడం వలన పుట్టబోయే బిడ్డ కూడా మంచి లక్షణాలతో పుడతారని అన్నారు.. క్లబ్ అధ్యక్షులు పి. ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిడిపిఒ వై.లక్ష్మి, సూపర్‌వైజర్ బి. మార్తమ్మ, రోటరీ మాజీ గవర్నర్ లక్కరాజు సత్యనారాయణ, కార్యదర్శి వివి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఆలమూరు

గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మొబైల్ ఆధార్ కేంద్రాలను తప్పక వినియోగించుకోవాలని మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి సభ్యులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చెముడులంక పంచాయతీలో ఏర్పాటు చేసిన మొబైల్ ఆధార్ కేంద్రాన్ని గురువారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, డిజిటల్ అసిస్టెంట్ పట్టాభి, టిడిపి గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి రాంబాబు, నేతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మునిపల్లి పంచాయతీ కోటుగట్టులో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి గురువారం వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు సాయం అందించారు. తిరుకోటి సతీష్ కు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. బాధిత కుటుంబానికి వైస్ ఎంపిపి శ్రీనివాసరావు బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులు కూరగాయలు అందించారు. బాధిత కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వంట సామగ్రి, బియ్యం, టార్పాలిన్, హైజానిక్ కిట్లను డిటి సుబ్రహ్మణ్యం తదితరులు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండల విద్యుత్ ఉప కేంద్రం 33/11 కెవి ఫీడర్ పరిధిలో మరమ్మతులు మరియు ట్రీ కట్టింగ్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముమ్మిడివరం టౌన్ పీడర్ -1మరియు 2 ఠానేలంక, అయినాపురం, కొత్తలంక, అనాతవరం ఆర్‌డబ్ల్యుఎస్ ఫీడర్ పరిధిలోని గ్రామాలైన ముమ్మిడివరం, పల్లిపాలెం, రాజుపాలెం, నడిమిలంక, చిప్పలపాలెం, ఠానేలంక, లంక ఆఫ్ ఠానేలంక క్రాపచింతలపూడ తదితర గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు.



సత్యవతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రమణారావు, నాయకులు

విజయ్‌కుమార్‌కు కుంచే రమణారావు పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మాతృవియోగంతో బాధపడుతున్న గోపవరానికి చెందిన వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్‌ను గురువారం పలువురు పరామర్శించారు. విజయ్ కుమార్ తల్లి సత్యవతి ఇటీవల మృతి చెందారు. సత్యవతి చిత్రపటానికి అమలాపురం నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయకుమార్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

వికలాంగులకు ఉపకరణలు

ప్రజాశక్తి - కరప

మండలానికి చెందిన వికలాంగులకు అవసరమైన చలన పరికరాలు అందిస్తున్నట్లు ఎంపిడిఒ కె.అప్పారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ ఏర్పాటు చేసిన శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు తెలిపారు. జల్లూరు రోడ్, పాత రెవెన్యూ కార్యాలయం, పెద్ద బజారు, బలుసులపేట, వీరరాఘవపురం, సంగీతరావు పేట, పెన్షన్ లైన్, స్టేట్ బ్యాంక్ రోడ్డు, తెనుకుల పుంత, మార్కెట్ ప్రాంతంలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

మండలంలో స్వచ్ఛత వారోత్సవాలు

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతినగరం, గెద్దనాపల్లి, శృంగరాయునిపాలెం గ్రామాల్లో స్వచ్ఛత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ బడే రాజేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి కృష్ణ, ఇఒపిఆర్‌డి ఎన్.సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, పరిసరాల పరిశుభ్రతలో అందరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ప్రభుత్వ పాఠశాలలో మరింత బలోపేతం చేస్తే పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించవచ్చని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పివిఎన్.గణేష్‌రావు అన్నారు. గురువారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఇఒ వేణుగోపాల్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యారంగంలో నెలకున్న సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా నూతన ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. జీవో 117 రద్దుచేసి జిఒ ఎంఎస్ నెంబర్ 53 2020 ప్రకారం టీచర్లను కేటాయించాలని, ప్రీ ప్రైమరీతోపాటు 1 నుంచి 5వ తరగతి వరకు ఒకే పాఠశాలగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గీతాల రాజు, జనరల్ సెక్రెటరీ ఎ.తేజేశ్వరరావు, సహాధ్యక్షులు పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇటీవల కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు పంట రక్షణ కోసం ముందస్తు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ దయాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముంపునకు గురైన పంట చేలో నీటిని పూర్తిగా బయటకు పంపించి ఆరబెట్టాలన్నారు. 5 సెంట్లు నారుమడిలో ఒక కిలో యూరియా, ఒక కిలో పొటాష్ ఎరువులు వేయాలని సూచించారు. నాట్లు వేసిన పొలంలో 20 కిలోల పొటాషియం, 20 కిలోల యూరియా వేయాలని, ప్రత్తి పంటకు 50 కిలోల యూరియా, 20 కిలోల పొటాస్ వేయాలని సూచించారు. అపరాల పంటలో పంట నాశించి రసం పీల్చే పురుగు, ఆకు చుట్టు పురుగుల నివారణకు మెనూ క్రోటోపాస్ 1.6 మిల్లీ గ్రాములు పిచికారి చేయాలన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, కె.ముంజవరం

పి.గన్నవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్.క. నెం.5/2024 — **టెండరు ప్రకటన** — తేది.25-07-2024

పి.గన్నవరం మండలం, కె.ముంజవరం గ్రామపంచాయతీకి 2024-25 సం॥మునకు అవసరమైన ఈ దిగువ షెడ్యూల్ నందు తెలిపిన సామాగ్రి సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది. 27-7-2024వ సం॥రం తేదీన శనివారం మధ్యాహ్నం 1.00 గం॥లు వరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 2.00 గం॥లకు హాజరు కాబడిన టెండరుదార్లు సమక్షంలో సీల్డు టెండరు తెరువబడును. టెండరు ధరావత్తులకు, ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పంచాయతీకి కావలసిన పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు + బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపో క్లోరైడ్ వగైరా	1-4-2024 నుండి 31-3-2025	200/-
2.	C.P.W.S. విడిభాగములు	1-4-2024 నుండి 31-3-2025	100/-
3.	ఎలక్ట్రికల్ విడిభాగములు	1-4-2024 నుండి 31-3-2025	100/-
4.	స్టేషనరీ	1-4-2024 నుండి 31-3-2025	100/-
5.	బుక్స్ / ఫారములు	1-4-2024 నుండి 31-3-2025	100/-

షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

శ్రీమతి కుంపట్ల నాగలక్ష్మి
సర్పంచ్, గ్రామపంచాయతీ, కె.ముంజవరం

సం/- **బి.వి.వి.సత్యనారాయణ**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, కె.ముంజవరం

గ్రామపంచాయతీ కార్యాలయము, ముంగండపాలెం

పి.గన్నవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్.క. నెం.5/2024 — **టెండరు ప్రకటన** — తేది.25-07-2024

పి.గన్నవరం మండలం, ముంగండపాలెం గ్రామపంచాయతీకి 2024-25 సం॥మునకు అవసరమైన ఈ దిగువ షెడ్యూల్ నందు తెలిపిన సామాగ్రి సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది. 27-7-2024వ సం॥రం తేదీన శనివారం మధ్యాహ్నం 1.00 గం॥లు వరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 3.00 గం॥లకు హాజరు కాబడిన టెండరుదార్లు సమక్షంలో సీల్డు టెండరు తెరువబడును. టెండరు ధరావత్తులకు, ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పంచాయతీకి కావలసిన పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు + బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపో క్లోరైడ్ వగైరా	1-4-2024 నుండి 31-3-2025	200/-
2.	C.P.W.S. విడిభాగములు	1-4-2024 నుండి 31-3-2025	100/-
3.	ఎలక్ట్రికల్ విడిభాగములు	1-4-2024 నుండి 31-3-2025	100/-
4.	స్టేషనరీ	1-4-2024 నుండి 31-3-2025	100/-
5.	బుక్స్ / ఫారములు	1-4-2024 నుండి 31-3-2025	100/-

షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

శ్రీశృంగవరపు లక్ష్మణరావు
సర్పంచ్, గ్రామపంచాయతీ, ముంగండపాలెం

సం/- **బి.వి.వి.సత్యనారాయణ**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, ముంగండపాలెం

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: AMALAPURAM

S.O.P. No. 01 / 2024

(In the court of the succession of the Estate of Late Bandaru Ananthalaxmi, W/o. Bandaru Ramachandra Rao)

Between: **Succession O.P. No.01/2024**

Dr. Bandaru Srinivasa Rao, S/o. Ramachandra Rao, Amalapuram ...Petitioner

And

Bandaru Ramachandra Rao, S/o. Subbarao, Amalapuram ...Respondent

పై నెంబరు పిటిషన్‌లో బండారు అనంతలక్ష్మి, W/o. రామచంద్రరావు గారు ది.10-11-2021వ తేదీన కాలంచేసియున్నందున ఆమె పేరున ఉన్న ఈ దిగువ ఉదహరించిన కంపెనీలలో షేర్లు పిటీషనరు పేర ట్రాన్స్‌ఫరు చేసుకొనుటకు ఆమె వారసుడిగా పిటిషనరు పేర సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించమని కోరుచూ పై శ్రీ కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసినారు. కావున ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నచో అట్టివారు పై శ్రీ కోర్టువారి ఎదుట ది.**12-08-2024** సం॥రం తేదీన ఉదయం **10.30** ని॥లకు హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

Sr. No.	Name of the Security	ISIN	Balance	Scrip Type	Market Rate	Market Value	Status
01	Adani Ports and Special Economic Zone Limited - New Equity Shares of Rs.2/- afer Sub-Division	INE742F01042	39	Adani Ports Eq.2/-	835.200	32572.80	Free
02	Amara Raja Energy & Mobility Limited # New Equity Shares of Re.1/- after Sub-Division	INE885A01032	400	Amararaj Eq.1/-	692.500	277000.00	Free
03	Biocon Limited Equity Shares	INE376G01013	2400	Biocon Ltd. Eq.	235.950	566280.00	Free
04	HDFC Bank Limited # New Equity Shares with Face value Re.1/- afer Sub-Division	INE040A01034	445	HDFC Bank Eq.1/-	1549.500	689527.50	Free
05	ITC Limited Equity Shares of Re.1/- after split	INE154A01025	300	ITC Ltd. Eq.1/-	435.000	130500.00	Free
06	JIO Financial Services Limited # Equity Shares	INE758E01017	410	Jio Finan-cial Eq	226.600	929060.00	Free
07	Larsen & Toubro Limited - Equity Shares of Rs.2/- each	INE018A01030	300	Larsen & Toubro Eq.2/-	3062.100	918630.00	Free
08	LIC Housing Finance Ltd., New Equity Shares of Rs.2/- afer Sub-Division	INE115A01026	100	LIC HSG Fin.Rs.2/-Eq.	464.800	46480.00	Free
09	MFR Limited - Equity Shares	INE883A01011	8	MRF Ltd. Equity	112442.100	899536.80	Free
10	Reliance Industries Llimited Equity Shares	INE002A01018	410	Reliance Indus Eq.	2405.500	986255.00	Free
11	State Bank of India # New Equity Shares of FV Re.1/- afer Sub-Division	INE062A01020	201	SBI Eq.	567.500	114067.50	Free
12	Sun Pharmaceuticals Ltd. - New Equity Shares of Re.1/- afer Sub-Division	INE044A01036	80	Sun Pha-rma Re.1/-	1191.350	95308.00	Free
13.	TATA Consultancy Services Limited Equity Shares of Re.1/- afer Sub-Division	INE467B01029	70	TATA Consul-tancy 1/-	3499.900	244993.00	Free
	Total valuation Rs.50,94,056.60						

Place: Amalapuram
Date: 26-07-2024

MD.AZAM
N.NAGABABU, పిటిషనర్ తరపు న్యాయవాదులు
Amalapuram, Kakinada, Cell: 9052525248, 9848749786

ఘనంగా పరదేశమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - శంఖవరం

శంఖవరం గ్రామ శివారులో ఉన్న పరదేశమ్మ వార్షిక ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది ఆషాడ మాసంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా తొలుత పరదేశమ్మ ప్రతిరూపాలుగా కొలిచే బోనాలను పుష్పాలతో సుంధరంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శంఖవరం గ్రామానికి చెందిన గాది శివ, దేవి దంపతులు అమ్మవారి బోనాలను తలపై ఎత్తుకుని డప్పులు, మేళ తాళాలు, బాణాసంచా కాల్పులతో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ పరదేశమ్మను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సకిరెడ్డి ప్రభాకర్, గాది దొరబాబు, పర్వత వరప్రసాద్, దొన్నె దొరబాబు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

రౌతులపూడి : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి కె.పెద్దిరాజు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ప్రేమ్‌సాగర్ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలన్నారు.

సమైక్యతే లక్ష్యం

సామర్లకోట : విద్యార్థి దశలోనే జాతీయ సమైక్యతే లక్ష్యంగా అడుగులు వేయాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. గురువారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 'మన సంస్కృతీ- సాంప్రదాయాలు- జాతీయ సమగ్రత'పై ప్రత్యేక కార్యక్రమాన్ని ఇర్వహించారు. విద్యార్థులకు వివిధ జాతీయ నాయకుల చిత్రాలతో కూడిన మాస్కులతోఅవగాహన కల్పించారు.

నేడు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - కాజులూరు

ఉపాధి హామీ పనులపై నేడు సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని ఎపిఒ బివి.వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై మండల స్థాయిలో శుక్రవారం ఉదయం 10 గంటలకు డ్వామా పీడీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సభను నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో చేసిన పనులపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆమె కోరారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. 13/2016, O.S. 346/2015

Between:
1. ఈలి సరోజిని
2. ఈలి శ్రీసత్య
3. ఈలి పూజ ...*DHRs*

AND

ఈలి రాజు, S/o. వీరన్న, హిందువు, వయస్సు 53 సం॥లు, Cultivation, R/o. కడియపులంక గ్రామం, కడియం మండలం, తూ॥గో॥జిల్లా. ...*JDR*

పై నెంబరు E.P. గ్రంధంలో యిస్తిహారు షెడ్యూలు దాఖలా JDr కి చెందిన ఆస్తిని **ది. 12-8-2024వ తేదీన పై కోర్టులో శ్రీ కోర్టు వారు ఉదయం 10.30 ని॥లకు** లగాయతు వేలం వేయుదురు. ఆసక్తి కలవారు హాజరై పాడుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Kadiyam Sub-Registry, Kadiyam Mandal, Kadiyapulanka Village, land situated in R.S. No. 365/8 in an extent of Ac. 0-59 cents within the following boundaries.

Old boundaries:
EAST: Road. **SOUTH:** Land belongs to Jangala Someswara Rao. **WEST:** Land belongs to E.Ganesh. **NORTH:** Land belongs to E.Nagaraju.

Within the above boundaries with all usual and easement rights.

New boundaries:
EAST: Puntha. **SOUTH:** Land belongs to Undametla Venkata Rao. **WEST:** Land belongs to Eeli Veera lakshmi, Eeli Veera Venkata Satyanarayana. **NORTH:** Land belongs to Eeli Yesu.

DHR విలువ: రూ. 5,00,000-00/-
అమీనా విలువ: రూ. 29,50,000-00/-
మార్కెట్ విలువ: రూ. 23,01,000-00/-
J.D.R. విలువ: ఇవ్వలేదు
వేలం తేది: 12-8-2024

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

డోకల శ్రీనివాసరావు
అడ్వకేట్, దానవాయిపేట
రాజమండ్రి
సెల్: 9948019577

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కాకరపర్రు గ్రామమునకు చెందిన కంకిపాటి రాజా, S/o. పౌలు అను నాకు పాస్‌పోర్టు నెంబరు **U3308996** పాస్‌పోర్టు కలదు. నేను మోటార్ సైకిల్‌పై జిరాక్స్ నిమిత్తం మా ఇంటి దగ్గర నుండి 06-4-2024వ తేదీన మెయిన్‌రోడ్డుకు వెళ్ళుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు అందజేయగలరు.

అడ్రస్: **కంకిపాటి రాజా**
S/o. పౌలు, డోర్ నెంబర్: 5-114/ఎ,
రామాలయం వీధి, కాకరపర్రు గ్రామం
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7207981912
9347849660

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, యర్నగూడెం గ్రామానికి చెందిన సిరివేరి బ్రహ్మాజీ, S/o. నాగేశ్వరరావు అను నాకు పాస్‌పోర్టు నెంబరు **P7905202** కలదు. ది. 10-6-2024వ తేదీన నా యొక్క పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం కవరులో పెట్టుకుని మోటారు సైకిల్ మీద మా ఇంటి దగ్గర నుండి యర్నగూడెం మెయిన్‌రోడ్డు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

అడ్రస్: **సిరివేరి బ్రహ్మాజీ**
S/o. నాగేశ్వరరావు, వడ్డీల వీధి, బిసి కాలనీ,
యర్నగూడెం గ్రామం, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 97042 82086

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 214/2024 in **S.O.P. No. 6/2024**

Between:
నక్కా బెంజిమెన్ అండ్ అనదర్ **-పిటీషనర్స్**

AND

సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి అండ్ అదర్స్ **-రెస్పాండెంట్స్**

జనరల్ నోటీసు

(Order 1, Rule 8 and 10 CPC ప్రకారము)

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి పట్టణం, దానవాయిపేటలో గల సెయింట్ పీటర్స్ చర్చి యొక్క Bonafide Members అయిన మా క్లయింట్లు **1. బీరా రాజశేఖర్, 2. నక్కా బెంజిమెన్ గార్లు, శ్రీ పిట్టా సుమన్,** పి.సి.సి. వార్డు మెంబర్‌గానూ, **శ్రీ వర్ధనపు విక్టర్ సమాధానం గారు** సంఘ ట్రెజరర్ గానూ వారి పదవీ కాలములు పూర్తి అయిన తదుపరి కూడా AELC రాజ్యాంగపు రూల్స్‌నకు విరుద్ధముగా బహుకాలముగా పదవులలో సాగుతూ మిగిలిన పిసిసి సభ్యులైన శ్రీ వల్లి శాంసన్ మరియు శ్రీ పెనుమాళ్ళ శేఖర్‌బాబు అను వారితోనూ, సంఘ పాస్టర్ గారితోనూ కుమ్మక్కై అర్హత లేకపోయిననూ లక్షలాది రూపాయలు ఆర్థిక లావాదేవీలు జరుపుచున్నందున AELC రాజ్యాంగము ప్రకారము వారు పదవుల నుండి దిగిపోవలెనని, మా క్లయింట్లు ఇద్దరు రాజమండ్రి 5వ నెంబరు జిల్లా కోర్టులో SOP No. 6/2024 పిటీషను దాఖలు చేసియున్నారు.

సదరు పిటీషనులో ప్రతివాదులైన శ్రీ వర్ధనపు విక్టర్ సమాధానం మరియు శ్రీ పిట్టా సుమన్ గార్లు సదరు సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చికి, AELC చర్చికి ప్రస్తుతము ఎట్టి సంబంధం లేదని, కనుక AELC రాజ్యాంగపు రూల్స్ తమకు వర్తించదని, పదవులలో కొనసాగవచ్చునన్ని మరియు సంఘమునకు తెలియకుండా రహస్యముగా తమతో పాటు కేవలము 11 మందితో తాము 2022లో రిజిష్టర్ చేయించుకున్న (రిజిష్టర్ నెం. 33/2022) సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి సొసైటీ యొక్క యాజమాన్యంలో చర్చి 2022 నుండి జరుగుతున్నదని, AELC కి ఎంతమాత్రము సంబంధము లేదని మరియు మా క్లయింట్లు ఇద్దరు కొత్తగా స్థాపించుకున్న సొసైటీలో సభ్యులు కాదని, కనుక వారికి కేసు వేసే అర్హత లేదని అబద్ధపు వాదన కోర్టులో దాఖలు చేసియున్నారు.

సదరు SOP No. 6/2024 పిటీషను మా క్లయింట్లు వారి తరపున మరియు సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి సభ్యులు తరపున Representative Capacity లు దాఖలు చేసినందున పిటిషను పరిహారము నిమిత్తం ఎవరికైనా ఆసక్తి వున్న ఎడల **ది. 31-07-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరు అయి కోర్టు వారికి తెలియపరచుకొనవచ్చును.

(By Order of the Court)

డి.వి.కె.రమేష్
డి.వాణి రమేష్
రాజమండ్రి
23-7-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ VI వ అదనపు డిస్ట్రిక్ట్ & సెషన్స్‌జడ్జి కోర్టులో తూర్పుగోదావరిజిల్లా

ఓ.ఎస్.నెం. 9/2020

బిట్వీన్:
1. రాజారావు వెంకటమహిపతి రామరత్నారావు ...వాది

మరియు

2. నవభారత్ వెంచర్స్ లిమిటెడ్, హైదరాబాద్, షుగర్ డివిజన్, అనే డెక్కన్ రి.టై.షేస్ ప్రెసిడెంట్ మరియు 2 ఇతరులు ...ప్రతివాదులు

2వ ప్రతివాది: రాజారావు వెంకటకుమారమహిపతి సూర్యారావు, వయస్సు 34, హిందూ, పురుషుడు, ఆస్తులు, వినాయకగుడి వీధి ఎదురుగా, మేయర్ గారి ఇంటి దగ్గర, విద్యుత్ నగర్, కాకినాడ-3. KAKINADAJCJC

3వ ప్రతివాది: గుమ్మడపు హనీ, W/o శరత్, వయస్సు 32, హిందూ,స్త్రీ, ఆస్తులు, ఇంటి నెం. 7-1-62, పల్లపు వీధి, పిఠాపురం, పిఠాపురం JCJ.

పై నెంబరు దావా నందు 2,3 ప్రతివాదులు అయిన మీరు సదరు అడ్రసు నందు ఉంటూ దావా సమన్లు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందు వలన మీ హాజరు కొరకు **ది.24-09-2024వ తేదికి** వాయిదా అయివున్నది. సదరు **ది.24-09-2024వ తేదిన ఉదయం 10-30 ని॥లకు** లాగయితు, శ్రీ పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని, హాజరై సదరు పై దావా నందు మీ ఆక్షేపణలు తెలియపరుచుకోవలసినది. లేనిచో సదరు పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గొల్లపూడి శ్యామప్రసాద్ ముఖర్జీ
కాకినాడ న్యాయవాది
తేది:22-07-2024 తాడేపల్లిగూడెం
సెల్: 7093708178

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

సి.ఎమ్.ఎ. 2/2023

బిట్వీన్:
పీతల లక్ష్మి వగైరాలు **-అప్పిలెంట్స్/వాదులు**

మరియు

నేతల జనార్ధనరావు వగైరాలు **-రెస్పాండెంట్స్/ప్రతివాదులు**

2వ రెస్పాండెంట్: పులి చంద్రమ్మ, W/o. లేటు అప్పారావు, వయస్సు 65 సం॥రంలు, ఎస్.సి.పేట, శంఖవరం, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

5వ రెస్పాండెంట్: పాలిక జయలక్ష్మి, W/o. వెంకటేశ్వరరావు, వయస్సు 54 సం॥రంలు, ఎస్.సి.పేట, గొంచాల, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్ సిఎమ్ఎ 2/23 నందు శ్రీ కోర్టు వారు 2వ రెస్పాండెంట్ & 5వ రెస్పాండెంట్స్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టు వారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది మరియు 5వ రెస్పాండెంటు/ 5వ ప్రతివాది హాజరు నిమిత్తం ది. 05-08-2024 సం॥రం తేదీన వాయిదా ఉన్నది. **ది. 05-08-2024 తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది కృతంగా గాని హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

రెడ్డిపల్లి సీతన్న
కె.నారాయణరెడ్డి
అడ్వకేట్స్, పిఠాపురం
సెల్: 9848562162